
# నాగార్జున నగర్ కమిటీహాల్‌లో మాగంటి గోపినాథ్ సంతాప సభలో పాల్గొన్న మాగంటి వజ్రనాథ్

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :
పేదల పెన్నిధి,మాజి ఎం ఎల్ ఏ( జూబ్లిహిల్స్ నియోజక వర్గం) స్వర్గీయ మాగంటి గోపినాథ్ ఆత్మ కు శాంతి కలగాలని నాగార్జున నగర్ కమిటీ హాల్( జూబ్లిహిల్స్ నియోజక వర్గం శ్రీ నగర్ కాలని డివిజన్ ఎల్ల రెడ్డి గూడా)లో బుధ వారం కమిటీ సభ్యులు సమక్షం లో సంతాప సభ ను ఏర్పాటు చేశారు ఈ సంతాప సభకు ముఖ్య అతిథిగా వారి అన్న మాగంటి వజ్రనాథ్ తో పాటు అమ్మ మహా నంద కుమారి పాల్గొని మాగంటి గోపినాథ్ చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు మాగంటి వజ్రనాథ్ మాట్లాడుతూ 1983 నుండి ఈ కాలని వాసులతో తమ్ముడు మాగంటి గోపినాథ్ కి నాకు సంబంధాలు ఉన్నాయని అన్నారు వారి అమ్మ మహా నంద కుమారి మాట్లాడుతూ మాగంటి గోపినాథ్ నీ మీరు ఆశీర్వాదదించినట్లు నా పెద్ద కొడుకు మాగంటి వజ్రనాథ్ నీ ఆశీర్వదించాలని అన్నారు ఈ కార్య క్రమం లో మాగంటి గోపినాథ్ అభిమానులు,కాలని వాసులు పాల్గొన్నారు ఈ కార్య క్రమం లో మాగంటి గోపినాథ్ జ్ఞాపకార్ధం వచ్చిన వారందరికీ కానుకలు అందచేశారు మాగంటి వజ్రానాద్.ఈ కార్య క్రమం



లో నాగార్జున నగర్ కాలని అధ్యక్షుడు కె శశాంక్ మౌళి తో పాటు కె వి కృష్ణ రావు(వైస్ ప్రెసిడెంట్),విష్ణువర్ధన్ రెడ్డి (సెక్రటరీ),సత్యవతి(మహిళా అధ్యక్షురాలు),అనురాధ(వైస్ ప్రెసిడెంట్) తోపాటు కొన్ని డివిజన్ ల సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాళ్లు, మాగంటి గోపినాథ్ అభిమానులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు ప్రయాణం సంబరాలు

ఏఎం న్యూస్ / హైదరాబాద్ :



పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ అన్న గారి ఆదేశాల మేరకు మహాలక్ష్మి పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ బస్సులో ఉచిత బస్సు ప్రయాణం ద్వారా కేవలం 19 నెలల కాలంలో 200 కోట్ల " 0 " ఉచిత టికెట్ల తీసుకోని ప్రయాణం చేసిన శుభ సందర్భం రాష్ట్ర ప్రభుత్వంకీ మహిళ లోకం తరుపున కృతజ్ఞతలు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 97 డిపోలో 341 బస్ స్టేషన్‌లో ఉచిత బస్సు ప్రయాణం సంబరాలు ఘనంగా నిర్వహించి సందర్భంగా 2023 డిసెంబర్ 09 పథకం ప్రారంభం అయిన నాటి నుంచి సుమారు 6671 కోట్ల రూపాయలు ఖర్చు చేసిన రాష్ట్ర ప్రభుత్వం. అలాగే 2025-26 రాష్ట్ర బడ్జెట్లో 4305 కోట్ల కేటాయింపు ఒక నెల రోజుకు 358 కోట్ల రూపాయల ఖర్చు చేసినా రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి గారికి, రాష్ట్ర ఐటీ పరిశ్రమ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబుకి, రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు యంగ్ అండ్ డైనామిక్ అభివృద్ధి ప్రదాత రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ అన్న గారికి 18 వ డివిజన్ మహిళ లోకం తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తూ. కాంగ్రెస్ పార్టీ ఆరు హామిలో భాగంగా "చేయూత పింఛను " తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న 8721 మంది వ్యాధితో బాధపడుతున్న వారికి 4000 రూపాయల పింఛను పెచ్చుతు ఉత్తరులు జారీ చేసిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కృతజ్ఞతలు. తెలంగాణ రాష్ట్రానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన రాహుల్ గారికి బోనల పండుగ సందర్భంగా 01 కోటి రూపాయల ఇచ్చి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కృతజ్ఞతలు తెలుపుతూ ఇట్టి కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు యువజన కాంగ్రెస్ పెద్దపల్లి ఇరికి మహేష్, రాధిక, కవిత, లక్ష్మీ, రమ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన కృష్ణనగర్ మారు బోనం సంబరాలు..

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి ఆలయం లో బోనాల పండుగ రెండవ రోజు మారు బోనం ను ఆలయ కమిటీ వారు గత కొన్ని ఏళ్లుగా నిర్వహిస్తూ వస్తున్నారు శ్రీ కృష్ణ నగర్( జూబ్లిహిల్స్ నియోజక వర్గం యూసుఫ్ గూడా డివిజన్ పరిధిలోని)లోని అన్ని ఆలయాల కమిటీ సభ్యులు ఈ మారు బోనం(22/7/2025) లో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు శ్రీ కృష్ణ నగర్ హనుమాన్ టెంపుల్ నుండి మొదలైన మారు బోనం వేడుకలో హనుమాన్ మందిర్ కమిటీ,తో పాటు షిర్డీ సాయిబాబు ఆలయ కమిటీ ( బి బ్లాక్ లో ఉన్న) సభ్యులు తో పాటు ఈ కార్య క్రమాన్ని నిర్వహిస్తున్న శ్రీ పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు ఈ మారు బోనం ఎత్తుకొని భక్తి తో ప్రతి ఒక్కరికి అమ్మవారి పసుపు ను ప్రతి ఒకరికి పెట్టీ నిమ్మకాయలను గట్టిగా కొరుకుతూ ,ఒక చేతిలో వేప ఆకు ను పట్టుకొని కదులుతూ జోగిని రాధిక చేసిన భక్తి నృత్యం భక్తులను అందరిని ఆకట్టుకుంది ఈ కార్య క్రమం మొత్తం శ్రీ కృష్ణ నగర్ పోచమ్మ తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యం లో జరిగింది ఈ పోచమ్మ తల్లి నీ దర్శించుకుంటే అనుకున్నది జరుగుతుందని భక్తుల నమ్మకం,



## ఫల హారంబండి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సోషల్ వర్కర్ టీ.సంతోష్

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :
ఎల్ ఎన్ నగర్ ( జూబ్లిహిల్స్ నియోజక వర్గం యూసుఫ్ గూడా డివిజన్ పరిధిలోని)లో బుధ వారం జరిగిన ఫల హారంబండి కార్య క్రమం ఘనం గా జరిగింది ఈ కార్య క్రమం యంగ్ ఇండియా వారియర్స్ అద్వర్యం లో జరిగింది యంగ్ ఇండియా వారియర్స్ నిర్వాహకులు వరుణ్ సింగ్ చౌహాన్,ఠాకూర్ శ్రీకాంతి సింగ్ చౌహాన్,సురేష్ ,వారి మిత్రులు కలిసి నిర్వహించారు ఈ కార్య క్రమానికి నిర్వాహకుల పిలుపు మేరకు సోషల్ వర్కర్ టీ సంతోష్ పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు పోతురాజు కొరడా తో సంతోష్ కి దీవెనలు ఇచ్చారు ఈ కార్య క్రమం లో ఎంతో మంది భక్తులు ,యువకులు,పాల్గొని అమ్మవారి ఫల హారంబండి కార్య క్రమం లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు ఎల్ ఎన్ నగర్ అనిల్ మాము ఇంటివద్ద నుండి శ్రీ కృష్ణ నగర్ పోచమ్మ తల్లి ఆలయం వరకు ఈఫల హారంబండి కార్యక్రమం జరిగింది.

## మోతినగర్‌లో సంతాప సభలో పాల్గొన్న బండారు దత్తాత్రేయ

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :




గత కొన్ని రోజుల కిందట భారతీయ జనతా పార్టీ రహ మత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు తంగెళ్ళ పల్లి లక్మన్ తండ్రి అయిన కీ. శే. తంగెళ్ళ పల్లి రాములు ( మరణం 14/7/2025) మన లోకం విడిచి పర లోకం నకూ పయనమయ్యారు వారి ఆత్మకు శాంతి కలగాలని టీ లక్మన్,వారి కుటుంబ సభ్యులు సంతాప సభ (23/7/2025)ను మోతీ నగర్ లోని రాయల్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు ఈ కార్య క్రమం లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొని రాములు చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించి లక్మన్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్య క్రమం లో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకాల దీపక్ రెడ్డి పాల్గొన్నారు.

## పత్రికా పూర్వకంగా కె.టి ఆర్.కి. పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన రెడ్డి సాయి తేజ

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



సోషల్ వర్కర్,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, శ్రీ కృష్ణ నగర్( జూబ్లిహిల్స్ నియోజక వర్గం యూసుఫ్ గూడా డివిజన్ పరిధిలోని) ఎ ,బ్లాక్ నివాసి రెడ్డి సాయి తేజ ఎ ఎం న్యూస్ జూబ్లిహిల్స్ నియోజక వర్గ రిపోర్టర్ తో మాట్లా డుతూ బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ పుట్టిన రోజు (24/7/2025) సందర్భం గా పత్రికా పూర్వక ముగా కె.టి.ఆర్ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## గంగపుత్ర యువక బృందం అద్వర్యంలో తొట్టెల ఊరేగింపు

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



ఆషాడం మాసము ముగింపు సందర్భంగా రహ మత్ నగర్ డివిజన్లో ( జూబ్లిహిల్స్ నియోజక వర్గం)గంగపుత్ర యువక బృందం ఆధ్వర్యంలో తొట్ల ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది సోషల్ వర్కర్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి.సత్యనారాయణ , వారి టీమ్ తో ఈ కార్య క్రమాన్ని అంగ రంగ వైభవం గా నిర్వహించారు ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులు కోరిక మేరకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ,నవ నిర్మాణ సంస్థ ఫౌండర్, కాంటెస్ట్ డ్ ఎం ఎల్ ఏ అభ్యర్థి (జూబ్లిహిల్స్ నియోజక వర్గం) నవీన్ యాదవ్ పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు వచ్చిన అతిథులందరికీ శాలువాతో ఘనం గా సన్మానించారు జి.సత్యనారాయణ. పోతురాజు ల విన్యాసం తో ఈ కార్య క్రమం ఘనం గా జరిగింది అమ్మవారు వేష ధారణ ,రాక్షసుల వేషధారణ లో ఈ కార్య క్రమం రహ మత్ నగర్ పుర వీధుల గుండా సాగింది యువత అధిక సంఖ్యలో ఈ కార్య క్రమం లో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు.

## ఎల్. ఎన్. నగర్.లో అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్న మాజీ కార్పొరేటర్ సంజయ్ గౌడ్

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



ఎల్ ఎన్ నగర్ ( జూబ్లిహిల్స్ నియోజక వర్గం యూసుఫ్ గూడా డివిజన్ పరిధిలోని)లో బుధ వారం రాత్రి జరిగిన ఫల హారంబండి కార్య క్రమం ఘనం గా జరిగింది ఈ కార్య క్రమం యంగ్ ఇండియా వారియర్స్ అద్వర్యం లో జరిగింది యంగ్ ఇండియా వారియర్స్ నిర్వాహకులు వరుణ్ సింగ్ చౌహాన్,ఠాకూర్ శ్రీకాంతి సింగ్ చౌహాన్,సురేష్ ,వారి మిత్రులు కలిసి నిర్వహించారు ఈ కార్య క్రమానికి నిర్వాహకుల పిలుపు మేరకు ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జి. సంజయ్ గౌడ్ పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు ఈ కార్య క్రమం లో ఎంతో మంది భక్తులు ,యువకులు,పాల్గొని అమ్మవారి ఫల హారంబండి కార్య క్రమం లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు ఎల్ ఎన్ నగర్ అనిల్ మాము ఇంటివద్ద నుండి శ్రీ కృష్ణ నగర్ పోచమ్మ తల్లి ఆలయం వరకు ఈఫల హారంబండి కార్య క్రమం జరిగింది

# పచ్చదనం ప్రచారానికి నడుం బిగించిన చిల్డ్రన్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ చిన్నారులు..




ఏఎం న్యూస్ / హైదరాబాద్ :
దేశ భవిష్యత్తు గురించి మాట్లాడుతున్నప్పుడు, మనం తరచూ పెద్దల ఆలోచనల వరకే పరిమితం అయిపోతాం, కానీ, వాస్తవం ఏమిటంటే, దేశాన్ని పునర్నిర్మించే శక్తి, మార్పును కలిగించే యుక్తి చిన్ని చిన్ని చిట్టి చేతుల్లోనే దాగి ఉందని మరచిపోతాం.. అందుకే, . జమాఅతె ఇస్లామి హింద్ అనుబంధ బాలల విభాగమైన చిల్డ్రన్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ (సీఐఓ) జూన్ 25 నుంచి జూలై 26 వరకు 'మట్టిలో చేతులు, మనసులో దేశం' అనే దేశవ్యాప్త ఉద్యమం ప్రారంభించింది . ఈ దేశంలో పచ్చదనానికి, పరిశుభ్రమైన ఊపిరికి, భవిష్యత్ తరాల మనుగడకి మూలంగా నిలుస్తోంది. పర్యావరణ కాలుష్యం రోజురోజుకూ పెరిగి పోతోంది. వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఉష్ణోగ్ర తలు విపరీతంగా పెరిగిపోతు న్నాయి. తమ పక్కనున్న చెట్టు నరికి, పాకెట్ లో ఇనేహేలర్ పెట్టుకునే సమాజం తయారైంది. ఈ నేపథ్యంలో సీఐఓ చిన్నారులు చేపట్టిన దేశవ్యాప్త ఉద్యమం ఓ శుద్ధి ఉద్యమం అంటే తప్పుకాదు. భూమికి తిరిగి శ్వాసను అందించాలన్న కృతనిశ్చ యంతో వాళ్లు విత్తనాలను. మొక్కలను మట్టిలో నాటుతున్నారు. మొక్క నాటడం అంటే కేవలం చెట్లు పెంచడం కాదు. ఊపిరి నాటడం. ప్రకృతిని తిరిగి గాడిలో పెట్టడం. ఈ ప్రకృతి నుండి మనం తీసుకునే ప్రతి శ్వాసకు ఎంతో కొంత భూమికి తిరిగి ఇవ్వాలనే ఆలోచనతో సీఐఓ చిన్నారులు ఖమ్మం పట్టణ వ్యాప్తంగా వీధులలో, మసీదు ప్రాంగణాలలో, పార్కులో, స్కూల్ ఆవరణల లో, ఖాళీ స్థలాలలో పచ్చని మొక్కలను తమ చిట్టి చేతులతో మొక్కలు నాటుతున్నారు. చిన్నారులు స్థానిక మహిళా విద్యావంతులను కలిసి మొక్కను బహుకరించి మా కార్యక్రమంలో మీరు కూడా భాగస్వాములు కావాలని ఆహ్వానించారు నేటి బాలలే రేపటి బాధ్యత గల పౌరులు' అనే కొత్త నానుడిని ఖమం ముస్లిం విద్యార్థులు నిజం చేశారు! పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని చాటి చెప్పారు. అందుకోసం ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసే బాధ్యతను చిన్నారులు తమ భుజ స్కంధాలపై వేసుకొన్నారు. మట్టిలో చేతులు పెట్టి.. చిట్టి పొట్టి మొక్కలను నాటుదామని భారత దేశాన్ని హరిత నిలయంగా మార్చి కాలుష్యాన్ని తరిమేద్దా మని పిలుపునిచ్చారు. చిన్నారుల చేతులు మొక్కలు నాటినప్పుడు అవి కేవలం రెమ్మలు తొడగడమే కాదు. ప్రపంచానికి ప్రేమను కూడా బోధిస్తాయి. దేశభక్తి అంటే జెండా మాత్రమే కాదు. చెట్టును కాపాడటమూ దేశ సేవే. దేశాన్ని ప్రేమించడం అంటే జాతీయగీతం పాడటం మాత్రమే కాదు. ఈదేశ భూమిని, ఇక్కడి వాతావరణాన్ని, ఆక్సిజన్ని, జీవవైవిధ్యా న్నికాపాడడం కూడా దేశభక్తే. చిన్నారులు చెట్లు నాటడం ద్వారా ఆ గుణపాఠం సమాజానికి తెలియ జేస్తున్నారు. చెట్టు నాటే ప్రతి క్షణం ఓ ఉద్వేగభరిత సందేశం. మన అవసరం కోసం చెట్టు సరికితే, మరో చెట్టు నాటి భూమికి బాకీ తీర్చాలి. అదే ఈ ఉద్యమానికి మూలసూత్రం. ఒక్కొ క్క చెట్టును ఒక స్నేహితుడిగా భావించాలి. చెట్లు చనిపోతే బాధపడే పరిస్థితి ప్రతి ఒక్కరిలో రావాలి. అది ప్రకృతి ప్రేమ. అది మనిషికి నేర్పవలసిన అసలైన విద్య. సీఐఓ ఉద్యమం చిన్నారులకు బడిలో చదివే పాఠాలకంటే గొప్ప జీవన విద్యను నేర్పుతోంది. పాఠం చదవడమే కాదు. చెట్టు నాటడం కూడా మాటలు ఇప్పుడు నలు దిక్కులా ప్రతిధ్వని స్తున్నాయి.. విత్తనాన్ని మట్టిలో నాటడమంటే భూమికి ఊపిరిపోయ డం. విత్తనం మొలకెత్తడం అంటే భూమితో మనం చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవడం. మొక్క ఎదిగే కొద్దీ చిన్నారుల ఆలోచనలు కూడా ఎదుగుతుంటాయి. ఆలోచన, జ్ఞానం, ప్రేమ, వారికి ఈ ఉద్యమం కేవలం పర్యావరణ పరిరక్షణ మాత్రమే కాదు. ఇది వారి జీవిత పాఠశాల. ఈ దేశానికి మార్పు కావాలంటే, చిట్టి చేతులు మట్టిని తడమాల్సిందే. వాళ్లే భవిష్యత్తును తిరిగి నిర్మించగలిగే భవిష్యత్ సారథులు. చిన్నారుల చేతులలో మొక్కలుంటే. భూమికి కొత్త జవ సత్వాలు అందినట్లే. మొక్క నాటే ప్రతి చిన్నారి గుండెలలో దేశం ఉంటుంది. అందుకే, "మట్టిలో చేతులు, మనసులో దేశం' అన్న నినాదం ఇప్పుడు వేలాది. లక్షలాది పిల్లల నోట వినిపిస్తోంది. ఈ ఉద్యమం మత సరిహద్దులు దాటి మానవతా ఉద్యమంగా మారుతోంది. వారి చేతులు మట్టిలో ఉన్నా, వారి కలలు ఆకాశంలో విరబూస్తు న్నాయి. ఈ చిన్నారులు నాటిన చెట్లకు నీరు పోసే బాధ్యత ఇప్పుడు మనది కూడా. వాళ్ళు మొదలుపె ట్టిన మార్పును మనం కొనసాగించాలి. వారి చేతులలో మట్టి ఉంది. మన చేతులలో వారికి సహకరించాల్సిన బాధ్యత ఉంది. దేశాన్ని ప్రేమించాలంటే, ఒక చెట్టును నాటండి. ఒక జీవాన్ని కాపాడండి. ఊపిరిని రుణంగా చూసుకోండి. ఎందుకంటే, చిన్నారుల చేతులు మట్టిలో తడిసినప్పుడే. దేశ భవిష్యత్తుకు పచ్చని ఊపిరి వస్తుంది. నేడు ఈ చిన్నారులు ప్రారంభించిన ఉద్యమాన్ని ఏ మేరకు ముందుకు తీసుకు వెళ్ళగలిగితే, ఆమేరకు భవిష్యత్ తరాలకుస్వచ్ఛమైన గాలి అందుతుంది. జమాతే ఇస్లామీ హింద్ మహిళా విభాగం సహకారంతో సీఐఓ చిన్నారు. లుప్రారంభించిన ఈ 'మట్టిలో చేతులు మనసులో దేశం' ఉద్యమం విజయవంతం కావాలని, భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత జీవితం ప్రాప్తం కావాలని మనసారా కోరుకుందాం.

